RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా అర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి172 పేజీలు 04 సోమవారం08 డిసెంబర్2025



# మునుగుతావో తెలుతావో చూద్దాం..

మన సాక్షి గొంతుక డెస్క్ సిద్దిపేటకు రా..నిన్ను రంగనాయక సాగర్ లో బండ కట్టి ఎత్తేస్తా.. నువ్వు మునుగుతావో.. తెలుతావో చూద్దాం,, నువ్వు మునిగితే కాళేశ్వరం ఉన్నట్టునువ్వు తెలితే కాళేశ్వరం కూలినట్టు అని మాజీ మంత్రి టి.హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఇందిరమ్మ చీర ఇచ్చినాం..చీర చూసి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేయమనే చిల్లర మాటలను రేవంత్ రెడ్డి మానివేయాలని..మహిళల ఆత్మగౌరవం దెబ్బతీయవద్దని హరీష్ రావు విమర్శించారు



# ప్రజల నుండి సంపూర్ణ మద్దతు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రం అభివృద్ధి-సంక్షేమాలలో దేశానికి దిక్సూచిగా నిలుస్తోందని పొంగులేటి వివరించారు. ఇందిర ఇళ్లు, సన్నబియ్యం వంటి పథకాలు ప్రజల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఏ ఒక్క వర్గాన్ని నిర్లక్ష్యం చేయకుండా 'అభివృద్ధి-సంక్షేమం' అనే రెండు చక్రాలపై ప్రగతిరథం ముందుకు సాగుతోందని అన్నారు.రెండేళ్ల పాలనకు ప్రజల నుండి సంపూర్ణ మద్దతు లభిస్తోంది అని కామెంట్ చేశారు. ఇటీవల జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు కూడా ప్రజా ప్రభుత్వం పట్ల ప్రజల నమ్మకం ఎంత పెరిగిందో స్పష్టమైన ఉదాహరణలని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అదనపు సంక్షేమ పథకాలను కూడా తెస్తోందన్నారు.



## కేంద్రమంత్రివి అయ్యుండి

# రాష్ట్రానికి ఏమి చేశావ్

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి తెలంగాణకు చేసింది శూన్యమని, రాష్ట్రం గురించి మాట్లాడే నైతిక హక్కు ఆయన కు లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు.రాష్ట్ర అభివృద్ధి పట్టని కిషన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకుని మహాధర్నా చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ పాత్ర, బలం గురించి మాట్లాడుతూ, బీజేపీకి రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడే అర్హత లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలను ఉదహరిస్తూ, "బీజేపీ పార్టీ జూబ్లీహిల్స్‌లో డిపాజిట్లు కోల్పోయింది" అని ఎగతాళి చేశారు. జూబ్లీహిల్స్ వంటి కీలక నియోజకవర్గంలో కూడా బీజేపీ ప్రజల మద్దతు పొందలేక పోయిందంటే, రాష్ట్రంలో ఆ పార్టీ పరిస్థితి ఏంటో అర్థమవుతోందని ఆయన వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో బలం లేని బీజేపీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి అన్యాయం చేస్తూ ఇక్కడి రాజకీయాలపై మాట్లాడటం సరికాదని గౌడ్ అభిప్రాయపడ్డారు.

# ఉచితంగా మరో రెండు సరుకులు..

మన సాక్షి గొంతుక డెస్క్
ఏపీలో రేషన్ కార్డు ఉన్నవారికి కూటమి ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. ఇప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పంచదార, గోధుమలు వంటి ఇంట్లోకి అవసరమయ్యే నిత్యావసర సరుకులు అందిస్తున్నారు.వీటిల్లో మరో రెండింటిని ప్రభుత్వం కలిపింది. ఇక నుంచి రేషన్ కార్డుదారులకు రాగులు, జొన్నలు కూడా ఉచితంగా అందించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. మొన్నటివరకు రాయలసీమ జిల్లాల ప్రజలకు మాత్రమే వీటిని ఫ్రీగా అందించారు. ఇకపై ఉత్తర కొస్తా జిల్లాల్లో కూడా దీనిని అమలు చేయనున్నారు. ఈ నెల నుంచి ఇది అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.






## నిన్నటి వరకు ఒక లెక్క..

# రేపటి నుంచి మరో లెక్క

మన సాక్షి గొంతుక డెస్క్ పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో అంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. గ్లోబల్ సమ్మిట్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సమ్మిట్ ద్వారా 2047నాటికి 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించే లక్ష్యంగా ముందుకెళ్తోంది రేవంత్ ప్రభుత్వం.ముఖ్యమంత్రి తమ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' తర్వాత మరో లెక్క" అంటూ రాష్ట్ర భవిష్యత్తుపై తమ మహా సంకల్పాన్ని ప్రకటించారు.తెలంగాణ ప్రజల ఓటుతో అధికారం చేపట్టిన తర్వాత తమ ప్రస్థానం జాతి కోసం.. జనహితం కోసం సాగిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలన శిథిలాల కింద ఉన్న నవతరానికి తాము కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశామని.. అలాగే రుణభారంతో ఉన్న రైతులకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపామని పేర్కొన్నారు.

# అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏ ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ

## సమావేశం.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. టి రత్న కుమార్. అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది ఈ సమావేశానికి.




గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుకగోదావరిఖని.రాష్ట్ర అధ్యక్ష -కార్యదర్శులు. వై .మల్లేష్. జి .అంజయ్య. పాల్గొని మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని -29. కార్మిక చట్టాలను అమలు పర్చాలని కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ మోడీ -అమీషా ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ. కార్మికులు అనేక ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న పరిశ్రమంలో అులు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత స్థాయిలో అన్ని కార్మిక సంఘాలు ఫెడరేషన్లు కార్మిక ఉద్యోగ సంఘాలు అనేక నిరసనలు భారత్ బందులు, టోకెన్ సమ్మెలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసినప్పటికీ కార్మికుల అభిష్టానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం పెడచెవిన పెట్టి. కార్మిక వ్యతిరేక ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను (21/11/25) రోజు నుండి అమలులోకి తెచ్చి. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడడానికి భారత రాజ్యాంగంలో కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పొందుపరచుకున్న కార్మిక చట్టాలను హిందుత్వ మతోన్మాద బిజెపి మోడీ -అమీషా .ప్రభుత్వం. భారత కార్మిక వర్గ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నమని చెప్తూ మరోవైపు. లాభాల లొ నడుస్తున్న. ప్రభుత్వ రంగ పరిశ్రమలను మూసివేస్తూ. ఆదాని- అంబానీ-బడా పారిశ్రామిక వేత్తలకు అమ్మివేస్తూ . కార్మికులను కార్మిక కుటుంబలను రోడ్డుమీదికి నేటి వేస్తూ. అన్ని రంగాల ప్రజలను సంక్షోభములకు నెడుతు భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి. భారత కార్మిక వర్గం ప్రశ్నించే హక్కు లేకుండా. ప్రశ్నించే కార్మికులను. ఎలాంటి సమాధానాలు లేకుండా. నేరుగా ఉద్యోగం నుండి తొలగించే విధంగా. బ్రిటిష్ వారిని మై మరిపించే విధంగా. కార్మిక చట్టాలను మారుస్తు. కార్మిక వ్యతిరేక. నల్ల చట్టాలను అమల్పరుస్తూ కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నా. మోడీ. విధానానకు వ్యతిరేకంగా.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఎన్నికలకు ముందు. కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు పర్చాలని. నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపియాలని కార్మికులు కార్మిక సంఘాలు ఐక్యంగాక. నాలుగు లేబర్ కోడ్స్ ను ఎత్తివేసి.29 కార్మిక చట్టాలను అమలుపరిచే వరకు ఉద్యమించాలని . రాష్ట్ర కమిటీ తీర్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు. ఏం. రాయమల్లు. ఏం . పోచమల్లు. జి .రాములు. సామల అనసూర్య. వెంకటలక్ష్మి. లక్ష్మి. రాజేశ్వరి. లత. కే .రాము. చంద్రగిరి .శంకర్. కుర్రి లింగం. కిష్ట స్వామి. తదితరులు పాల్గొనడం జరిగింది



# ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులకు ఏసీపీ సూచనలు

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ :రామగుండం సీపీ, మంచిర్యాల డిసిపిల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ ఆధ్వర్యంలో, తాండూర్ సీఐ నేతృత్వంలో తాండూర్, కన్నేపల్లి, భీముని,మాదారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని నాయకన్ పేట, వీగం, కన్నేపల్లి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారాన్ని జాగృతంగా, సమంజసంగా నిర్వహించాలని, అనవసర గొడవలకు, కేసుల్లో ఇరుక్కోకుండా ఉండాలని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కేసులుంటే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, సమాజంలో ఇమేజ్ దెబ్బతింటుందని సూచించారు.



# సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్‌చేసిన కృషినిమరువలేనిది

జగిత్యాల జిల్లా డిసెంబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోప్రతి ఆదివారం గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా ఎర్ర సంపత్ ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొని గొల్లపెల్లి మండలంలోని విశ్వా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ స్మరణం కార్య క్రమానికి నిర్వహించడం ఎంతో అభినందనీయం అని కార్య క్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను కచ్చు కొమరయ్య సబ్యులు అందరి చేత చదివి వినిపించారు. అనంతరం ఎర్ర సంపత్ ఆర్య వైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ దేవుడిని ఎంత మొక్కుతున్నా మో ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను కూడా మొక్కాలి అంటరానితనం,కుల నిర్మూలన కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచనలో కృషి,సామాజిక సమానత్వం కోసం చేసిన ఉద్యమాలు.అలాగే ఆయన స్ఫూర్తితో సాగే 'జై భీమ్' నినాదాల గురించి, మహద్ సత్యాగ్రహం వంటి చారిత్రక సంఘటనలను గుర్తుచేసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు కి అభినందనలు తెలిపారు. హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య, న్యాయ వాది చిర్ర దిలీప్, బోనగిరి మల్లారెడ్డి,వెలిచాలా బుచ్చన్న, క్యాస సతీష్,బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఉపాధ్యక్షులు తుడుం నర్సయ్య, సామల వీరస్వామి,వేల్పుల రాజేష్, జెరిపోతుల అంజయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 07, (మనసాక్షి గొంతుక):కొత్తపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి చెవుల ఝాన్సీ రాకేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామానికి స్వచ్ఛమైన త్రాగు నీరు, సైడు కాలువలు, సిసి రోడ్ల నిర్మాణం, వీది దీపాలు, పారిశుద్ధ్య పనులు చేపడుతానని అన్నారు. ఈకార్యక్రమంలో రంగు యాదగిరి, వెలకంటి మహేష్, రొయ్యల సంపత్, గంగుల రాజిరెడ్డి, దశరథ్, గోవిందు అశోక్, గోవిందు లింగసామి, పలపాటి రాజిరెడ్డి, సైదులు యాదవ్, పులిగిల్ల రాహుల్ యాదవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చవాన్ హాస్పిటల్స్ కార్డియాలజీ సెంటర్ ను ప్రారంభించిన శ్రీరాములు అందెల




(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో చావన్ హాస్పిటల్స్ యాజమాన్యులు ఉదయ్ చవాన్ వినయ్ చవాన్ చవాన్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన కార్డియాలజీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ చవాన్ హాస్పిటల్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముకేశ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కరుణానిధి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిజెపి ఉపాధ్యక్షులు బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, వార్డు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

## రెబల్స్ ఉపసంహరించుకోవాలి.. లేకుంటే చర్యలు తప్పవు

## పార్టీ కోసం త్యాగం చేసిన వారికి పదవులు ఇస్తాం: కెఎల్ఆర్



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో.. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ తరపున నిలిపిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ఖచ్చితంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.సర్పంచ్, వార్డుల అభ్యర్థుల విజయావకాశలపై ఆయన నివాసంలో పార్టీ ముఖ్యులతో కలిసి సమీక్ష నిర్వహించారు.మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు సహా బూత్ కమిటీ, గ్రామ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు, దేవాలయ కమిటీలు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు తమ ఊర్లో, బూత్ లో లీడ్ వచ్చే విధంగా కృషి చేయాలని కిచ్చన్న సూచించారు.సర్పంచ్, వార్డు మెంబర్లకు వ్యతిరేకంగా ఎవరూ నామినేషన్ వేసినా... ఉపసంహరించుకుని పార్టీ తరపున నిలిపిన అభ్యర్థులకు ప్రచారం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. లేకుంటే ఉపేక్షించబోమని... చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గెలుపు గుర్రాలను ఎంపిక చేశాం- మీ సేవలను గుర్తిస్తాం: కిచ్చెన్నకాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన సీనియర్లు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు, ఇతర ఉన్నత స్థానాల్లో అవకాశాలు కల్పిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. మండల, గ్రామ కమిటీల నిర్ణయం మేరకే గెలుపు గుర్రాలను బరిలో ఉంచామని చెప్పారు. అందువల్ల పార్టీ ఆదేశాలను అందరూ పాటించాలని లక్ష్మారెడ్డి కోరారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 07, (మనసాక్షి గొంతుక)

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డిని గెలిపించాని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 29కోట్లతో గండి రామారం రిజర్వాయర్ నుండి కెనాల్ నిర్మాణం పూర్తి చేసి రాఘవపూర్ బనాజీ చెరువు, ఊర చెరువు నింపి మత్తడి పోయించి పంట పొలాలకు సాగునీరు అందించినట్లు తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో రాఘవపూర్ లో ఎస్సి కాలనీ, బిసి కాలనీలను ఏర్పాటు చేసి 170 ఇండ్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇంకా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పనులు, పదవులు, పథకాలు అమ్ముకున్నారని అన్నారు. రాఘవాపూర్ లో ఎస్సి కాలనీ మీదుగా మీదికొండ వరకు బిటీ రోడ్డు, సర్వీస్ రోడ్డు, సిసి రోడ్లు, కమ్యూనిటీ హల్లు, ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

## మానవత్వాన్ని చాటుకున్న స్నేహితులు

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కొలాన్ గూడా గ్రామంలో.. శ్రీనివాస్ మరణ వార్త తెలుసుకున్న స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు.. వారికి తోచిన సహాయంగా కుటుంబానికి అండగా 60 వేల రూపాయలని ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది . అంతేకాకుండా కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..గోరికల బీరప్ప ,కిరణ్ ప్రతాప్, అక్తర్, సుగ్నాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోపీనాథ్ గౌడ్, మహిపాల్, సుగుణకా రెడ్డి, భూషణ్, నరేంద్ర, శ్రీనివాస్, బాబు, తదితరులు పాల్గొనడం జరిగింది

## త్వరలోనే మల్లన్న క్షేత్రానికి త్రిశక్తి పీఠం పీఠాధిపతులు

## ఆదిత్య పరాశ్రీ రాక



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రంలోని శ్రీ కాళీ శ్రీ సరస్వతి శ్రీలక్ష్మి అమ్మవార్లను శనివారం అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి దర్శించుకున్న పాత్రికేయులు, సామాజిక సేవకులు గణేష్ తివారి అనంతరం త్రిశక్తి పీఠం పీఠాధిపతులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిని కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి రావాలని కోరగా సానుకూలంగా స్పందించిన డాక్టర్ ఆదిత్య పరాశ్రీ వారు త్వరలోనే కొమురవెల్లికి చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయానికి ఆదిత్య పరాశ్రీ వారు రానున్నట్లు గణేష్ తివారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చేర్యాల మండలకేంద్రంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనం అనంతరం ఆదిత్య పరాశ్రీ స్వామి వారు భక్తులతో మాట్లాడుతారని తెలిపారు.



## ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి: శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:రాజేష్ గౌడ్ గండేటిస్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. ఆదివారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియామవళి ప్రకారం గ్రామానికి పంచాయతీ సర్పంచే పునాది లాంటిదన్నారు. గ్రామ ప్రజలకు అభివృద్ధి చేసే వ్యక్తిని ఎన్నుకునే విధంగా చెయ్యాలి తప్ప వ్యక్తిగత కక్షలకు దూరంగా ఉండాలన్నారు. గెలుపోటములు సహజమని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందరూ కలిసిమెలిసిగా ఉండాలని ఆయన సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతి సర్పంచ్ అభ్యర్థి ఒక ఏజెంటును నియమించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రచార సమయంలో గుర్తింపు కార్డును ఇస్తామని వాహనాల అనుమతిని తహసిల్దార్ లేదా సిఐలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మద్యం డబ్బులు పంచకుండా అదే విధంగా వ్యక్తిగత ద్వేషాలకు పోవద్దని సూచించారు. సిఐలు శ్రీనివాస్ గౌడ్, వీరబాబు గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి విగాథము కలకుండా ఎన్నికలు జరుపుకోవాలన్నారు. ఎవరు కూడా ఓటర్లను బెదిరించడం కానీ భయపెట్టడం అని చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచార రథం అవసరం అనుకుంటే తహసీల్దారు నుండి పర్మిషన్ తీసుకోవాలన్నారు. మైకుల పర్మిషన్ కావాలంటే ఏసీపీ అడ్రస్ చేసుకుంటూ లెటర్ చేస్తే పర్మిషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామన్నారు. గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీ కోసం రెండు రోజుల ముందు (48 గంటలు ముందు) దరఖాస్తు చేసుకుంటే పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసుకుందాం బండ రాజు





(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం, కొలనుగూడ గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా బండ రాజు గ్రామ ప్రజల ఆశీర్వాదాలను కోరుతున్నారు.గ్రామంపై సంపూర్ణ అవగాహన కలిగిన యువకుడిగా, గ్రామ అభివృద్ధికి పలు విధాలుగా సేవలు చేసిన అనుభవం తనకు ఉందని తెలిపారు.చదువుకున్న వ్యక్తిగా,కులమత భేదాలు లేని వాతావరణాన్ని గ్రామంలో నెలకొల్పడానికి కృషి చేస్తానని,గ్రామపంచాయతీ వ్యవస్థపై పూర్తి అవగాహనతో ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బండ రాజు చెప్పారు.మన కొలనుగూడ గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ఇంకా అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను.ఎల్లప్పుడూ మీ గురించి ఆలోచించే వ్యక్తిని.నాకు మీ ఆశీర్వాదం, మద్దతు ఇవ్వండి,అని ఆయన గ్రామ ప్రజలను కోరారు. బండ రాజు కొలనుగూడ , గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బండ వేణుగోపాల్, మహేందర్, మల్లేష్, సలీం,దేవేందర్, రామకృష్ణ,చంద్రశేఖర్, శంకర్, జంగయ్య,ట్రాక్టర్ మల్లేష్,రజనీకాంత్,బన్నీ, మధు, శివ, రాకేష్, ,తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వేళ సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: ఎన్నికల సమయాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు, అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటం కోసం కొమురవెల్లి మండలంలోని అయినాపూర్ గ్రామంలో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ (అసత్యపు వార్తలు) పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. అపరిచితుల నుండి వచ్చే లింకులను, సందేశాలను నమ్మవద్దని, ఇవి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించేందుకు దోహదపడతాయని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి వివరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని సూచించారు. సీఐ శ్రీను మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు ఉపయోగించే వివిధ పద్ధతులను (ఉదాహరణకు, ఓటీపీ మోసాలు, ఉద్యోగాల పేరుతో మోసాలు) వివరించారు. ఎవరైనా మోసాలకు గురైతే, వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్సై మహేష్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందికి సహకరించాలని, ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే == గ్రామ అభివృద్ధి జరగలేదు

### స్వతంత్ర సర్పంచ్అభ్యర్థి సత్యనారాయణని గెలిపించండి..గొల్లూరిశ్రీశైలం

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. మాజీ వార్డు సభ్యులు గొల్లూరి శ్రీశైలం మాట్లాడుతూ... నేను బలపరిచినటువంటి పాతర్ల సత్యనారాయణ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా.. ఉన్నారంటూ.. ఎంతోమంది నాయకులను చూసాం.. వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే జరిగింది . గ్రామ అభివృద్ధి జరగలేదు అంటూ ఘాటుగా విమర్శలు చేస్తూ.. సత్యనారాయణ ని గెలిపిస్తే.. పశువుల దావకాన ఏర్పాటు తో పాటు హైస్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం అలాగే గ్రామంలో.. బస్ స్టాప్ ఏర్పాటు చేస్తాం అలాగే టాయిలెట్స్ నిర్మిస్తాం.. పెద్దపులినాగారం గ్రామం నుండి ఏనుగు చెరువు తండ వరకు లైటింగ్ ఏర్పాటుతోపాటు స్మశాన వాటికను ఏర్పాటు చేస్తాం. గ్రామానికి ఏవైతే రెండు తండాలు ఉన్నాయో తండాల అభివృద్ధికి మా వంతు సహాయం చేస్తాం అలాగే మహిళలకి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేయడం జరిగింది ఇవన్నీ జరగాలంటే గొల్లూరి శ్రీశైలం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాతర్ల సత్యనారాయణ కి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసినప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని గ్రామస్తులు అందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది

## సర్పంచిగా ఆశీర్వధించి గెలిపించండి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 07మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెంగళపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించాలని కొంద్ర గంగారెడ్డి అన్నారు.ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.గత పాలనకు పదేళ్ళ కాలంలో జరుగని అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు.గ్రామ ప్రజలు తమ అమూల్య మైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని ప్రజలను కోరారు.




## హిందూ సమ్మేళనం ఘనంగా

గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకమార్కండేయ కాలనీ.కార్యక్రమంలో భగవద్గీత శ్లోకాలు, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళలు కోలాటంతో వేడుకకు ప్రత్యేక శోభనీ తెచ్చారు.కార్యక్రమ ప్రధాన వక్త భానుచందర్, (ఆర్ఎస్ఎస్) ప్రచారక్ మాట్లాడుతూ, “హిందూ ఐక్యతే దేశ బలానికి పునాది, భారత్ విశ్వగురు స్థానం వైపు దిశా సాగుతోంది” అని పేర్కొన్నారు.హిందూ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించిన వారిలోహిందూ సమ్మేళనం నిర్వహణ అధ్యక్షులు కరివేదా సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి తోట ప్రవీణ్, అలాగే ఈసంపెల్లి వెంకన్న, రాములు, (ఆర్ ఎస్ ఎస్) నగర కార్యవహా పెడిపెల్లి రామ్మూర్తి, సహ కార్యవహ మంతెన శ్రీనివాస్, ఉమాపతి, అంబటి సతీష్, శివాలయ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి, బండారి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందూ బంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి అవగాహన సదస్సు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు గ్రామ పంచాయతీ ఎన్నికలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవునవీన్ కుమార్ సీఐ కొండమల్లేపల్లి.ఈరోజు మోసంగి మరియు తెరాటి గూడెం గ్రామాలలో ఆ గ్రామ పోలీసు అధికారి మరియు గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ జరగనున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ సిఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిష్పక్షికంగా, శాంతియుతంగా ఎన్నికల్లో పాల్గొనాల్సిన అవసరం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఎన్నికల సమయంలో నిషేధిత కార్యకలాపాలపై వివరించారు.గ్రామ ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని, సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు/వ్యాఖ్యలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు..

# వాసవి క్లబ్ సేవా పురస్కారాలు...




**మన సాక్షి గొంతుక/తొర్రూర్ డిసెంబర్ 7.** తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వాసవి క్లబ్బు సేవా కార్యక్రమాలకు గాను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో రీజియన్ శ్రీ మచ్చ సోమయ్య, రీజియన్ 2 బీజ్జాల అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సేవా పురస్కారాలు కార్యక్రమం ఘనంగా జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కె సి జి ఎఫ్ ట్రెజరర్ మేడిశెట్టి రామక ృష?, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ కల్వ హరిక ృష?,లు హాజరు కాగా కార్యక్రమంలో అతిథులుగా వాసవి క్లబ్ రికాన్ అబ్జర్వర్ రామా ఉపేందర్, రికాన్ అబ్జర్వర్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సామ రామ్మూర్తి, రీజియన్ సెక్రటరీ మంచినీళ్ల నవీన్ కుమార్, జోన్ చైర్మన్ కొమరవెల్లి లింగమూర్తి, జోన్ చైర్మన్ ఎం మోహన్ రావు, జోన్స్ చైర్మన్ దాస సాయి తేజ, వజిన పెల్లి అనిల్ కుమార్ దీప, మచ్చ సురేష్, దారం గాయత్రి పాల్గొన్న కార్యక్రమంలో 2025 వాసవి క్లబ్ లకు చేసిన సేవలకు అవార్డులు ఇచ్చినారు.తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ జాతీయ జెండా తో మార్చ్ ఫాస్ట్ అతిధులకు జాతీయ జెండాను అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూర్ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి చత్రపతి శివాజీ యూత్ క్లబ్ తొరూర్ ఆధ్వర్యంలో చిత్రాల నవీన్ కుమార్ చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డుల ను అందించినారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో వాసవి క్లబ్ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరినారు. కార్యక్రమంలో తొర్రూర్ సీనియర్ సిటిజన్ వాసవి క్లబ్ ను నూతనంగా ఏర్పాటు చేసినారు. క్లబ్బుకు నూతన అధ్యక్షులుగా బిజ్జాల. వెంకటరమణ, కోశాధికారిగా కే .చంద్రయ్య లు పదవి ప్రమాణ స్వీకారం చేసినారు. కార్యక్రమం లో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్, వాసవి వనిత క్లబ్స్ అధ్యక్షురాలు చిధిరాల గీత, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు చిదిరాల నిఖిల్ , ప్రధాన కార్యదర్శికందుకూరిఅఖిల్,వాసవిక్లబ్సభ్యులుచౌడవరపురాముచిదిరాలరవిప్రతాపనివెంకటేశ్వర్లు,మాడుగుల.రామ్మూర్తి,జి.రమేష్,టీచర్,చిత్రపు.పురుషోత్తం, మహంకాళి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కన్నీస్వాముల పూజ...



**మన సాక్షి గొంతుక / తొర్రూరు డిసెంబర్ 7.** తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఓంకార నిలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న అయ్యప్ప మందిరం వద్ద ఆదివారం ఆలయ అర్చకులు రేణిగుంట్ల శివ ఆధ్వర్యంలో సామూహిక కన్నీస్వాముల పూజను ఘనంగా నిర్వహించారు .ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి అనంతరం సీనియర్ గురుస్వామి 40 సార్లు మాల ధారణ చేసిన సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహ రావు చే మొదటిసారి మాల ధారణ చేసిన కన్ని స్వాములతో సామూహిక పూజను నిర్వహించారు. హరిహర సుతుడు, మణికంఠునికి మొదటిసారి మాల ధారణ చేసిన అయ్యప్ప కన్నీస్వాములు నియమనిష్టలతో పూజా కార్యక్రమాలను 40 రోజులపాటు నిర్వహించుకుని శబరిమల కి వెళ్లి నీలిమలై వద్ద శరం ను గుచ్చుతారని ఇది అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని మకర సంక్రాంతి రోజున ఆ మణికంఠుని పందల రాజు చేయించిన స్వర?భరములను అయ్యప్పకు అలంకరించి శరంగుర్తి వరకు తీసుకు వస్తారని ఇందుకు కారణం మహిషి తనను వివాహమాడాలని అయ్యప్పని కోరిందని అప్పుడు అయ్యప్ప మనిషికి ఒక అవకాశం ఇస్తాడని ఏ సంవత్సరం అయితే మొదటిసారి మాల వేసిన కన్ని స్వామి శబరిమలకే రాకుండా ఉంటాడో అప్పుడు నిన్ను వివాహమాడుతాడని అభయమిస్తాడని అందుకే సమయం ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి రోజున పందాల రాజు చేయించిన స్వర?భములను అలంకరించి శరంగుర్తి వరకు తీసుకువచ్చి శరములను చూసి వారికి అభయమిస్తాడని అప్పుడు మహిషి కూడా నిరాశ చెందుతుందని చెప్పారు. అందుకోసమే మొదటిసారి మాల వేసిన స్వాములు అంటే అయ్యప్పకు ఎంతో ఇష్టమని ఈ పూజను ఉభయ తెలుగు రాష్ట్రాలలో గత 29 సంవత్సరాలుగా మొదటిసారిగా తొర్రూరులోని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆలయ అర్చకులు శివ మాట్లాడుతూ.. తొర్రూర్ ప్రాంతంలో గత 29 ఏళ్లుగా భక్తుల సహకారంతో ఈ యొక్క పూజ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరుగుతోందాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ స్వాములు మాలవేసిన భక్తులు వేలాదిమందిగా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలి



**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 07, (మనసాక్షి గొంతుక) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలంలోని క ృషా?జి గూడెం, ఫత్తేపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లి గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, ఆడపిల్లలకి స్కూటీ, పెన్షన్ పెంపు పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివ ృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీపతిపల్లిలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బూరు సురేఖ విష?వర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇప్పించి ఉపాధి మార్గాలు చూపిస్తామని అన్నారు. గ్రామంలో అన్ని విధాలుగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండల ఇంచార్జి మాలోత్ రమేష్ నాయక్, రంగు హరీష్ గౌడ్, విష?, రాకేష్, రంజిత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో మల్లన్నను దర్శించుకున్న భక్తులు



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం,మల్లన్నపేట గ్రామం లో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయము (దొంగ మల్లన్న) జాతర లో భాగంగా ఆదివారం సందర్భంగా సుమారు 42 వేల మంది భక్తులు బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ రోజు వివిధ సేవా టికెట్ల ద్వారా రూ/- 1,75,400-00 ఆదాయం వచ్చినది. ఇట్టి జాతరలో ఫౌండర్ ట్రస్టీ కొండూరి శంతయ్య,ఈ ఓ ముద్దం విక్రమ్, పూజారి రాజేందర్, సీ ఐ ఎ.రాం నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, ఎస్సై యం.క ృష? సాగర్ రెడ్డి,టౌన్ ఎస్సై రవికిరణ్ రవీందర్, సిసిఎస్ ఎస్సై, పోలీస్ సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ, వైద్య సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ సిబ్బంది: పెడివెల్లి నర్సయ్య, కె.రాజేందర్, జి.శివ కేశవ్,ఆర్. గంగాధర్, రవీందర్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.




# బీసీ ల 42 శాతం వాటా సాధన కోసం పోరాటం...

**మన సాక్షి గొంతుక/తొర్రూరు డిసెంబర్ 07.**ఆత్మ బలిదానాలు వద్దని పోరాటాలతోనే బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధిద్దామని రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కురపాటి రమేష్ అన్నారు.ఆదివారం తోరూర్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ చంద మల్లయ్య ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ ఆయన ఆత్మ శాంతికి పట్టణ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేయాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రకటించే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలోని బిసి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. వీరస్వామి, నాయకులు దామర ఉపేందర్, కొత్తూరు రమేష్, దొనికెన కుమారస్వామి,అన్నపురం వెంకన్న, కొదునూరి సుధాకర్, సాదు రాములు, మామిండ్లపల్లి నాగేష్, గంధం చంద్ర మూర్తి, పూసాల భాస్కరాచారి, పానుగంటి శీను, వంగాల సోమేశ్వర్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతన బేకరి ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**జనగామ టౌన్ బస్టాండ్ దగ్గర అపోలో పర్మసీ పక్కన స్రవంతి బేకరీ ప్రారంభోత్సవానికి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జనగామ యూత్ ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం,మోటే నవీన్,భాస్కర్,అరుణ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తి పరవశం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు

**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక**గోదావరిఖని.స్థానిక కోదండరామాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు ఎమ్మెల్యే పూలదండ, శాలువా వేసి ఆత్మీయ సన్మానం నిర్వహించడంతో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ అధ్యక్షులు గుమ్మడి కుమార స్వామి, నాయకులు దీటి బాలరాజు, మహంకాళి స్వామి, ఎండీ ముస్తఫా, కోదండరామాలయం చైర్మన్ గట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సన్నీ భాయ్, జిల్లా సోషల్ మీడియా నాయకులు ధూళికట్ట సతీష్, రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్,( ఎన్ ఎస్ యు ఐ) రామగుండం అధ్యక్షులు దాసరి విజయ్, నాయకులు నేరెళ్ల రమేష్ గౌడ్, నాయకురాళ్లు సమ్మెట స్వప్న, తూమ్ పద్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.భక్తి, సేవ, సామూహిక శ్రద్ధతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింతగా పండించింది.

# స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కు ప్రతి ఒక్కరు లోబడి ఉండాలి- డీసీపీ భూక్య రాంరెడ్డి



**రామగుండం పట్టణం మన సాక్షి గొంతుక**అంతర్గాం.స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కు ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలి-ఏసిపి మడత రమేష్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో స్థానిక ఎన్నికల ప్రవర్తన, నియమావళి (ఎన్నికల కోడ్) పై ముఖ్య అతిథి డిసిపి భూక్య రాంరెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించడంజరిగింది.ఈకార్యక్రమానికి డిసిపి భూక్య రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు, అభ్యర్థులు,పార్టీ ప్రతినిధులకు, యువత కు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు.అలాగే ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని దానికి అందరూ పోలీస్ వారికీ సహకరించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్వేచ్ఛా, నిష్పక్షిక ఎన్నికల ప్రాధాన్యత గురించి జాగృతి కల్పించారు. వారితో మమేకమై ప్రతి ఓటరు ధైర్యంగా, ఎవరి ప్రభావం లేకుండా తన అభిమతానికి అనుగుణంగా ఓటు వేయాలని ప్రోత్సహించారు.ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం చట్టపరంగా నేరమని వివరించారు.గ్రామంలో శాంతిని భంగం చేసే ఏదైనా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పవన్నారు.రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని డిసిపి భూక్య రాంరెడ్డి ప్రజలకుసూచించారు. ఈ కార్యక్రమంలోడిసిపి భూక్య రాంరెడ్డి , ఏసీపి మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ప్రవీణ్ కుమార్ , అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో తెలంగాణ మహనీయుల విగ్రహాలు పెట్టాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన కురుమ ముద్దు బిడ్డ,జానపద ఒగ్గుకథ బ్రహ్మ డాక్టర్ చుక్క సత్తయ్య విగ్రహంతో పాటు తెలంగాణ మహనీయులు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ, గద్దర్ విగ్రహం,అందెశ్రీ మొదలైన మహనీయుల విగ్రహాలు మొదటగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో పెట్టాలని జనగామ జిల్లా కురుమ సంఘము ప్రధాన కార్యదర్శి,బిసి జేఏసి వర్కింగ్ కమిటీ మెంబర్ జాయ మల్లేష్ కురుమ ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.తెలంగాణ రాష్ట్ర మహనీయుల విగ్రహాలు కాకుండా తెలంగాణేతర రాష్ట్రాల ప్రముఖుల విగ్రహాలు పెట్టడం సరి కాదని వెంటనే ఆ ఆలోచన మానుకొని తెలంగాణ రాష్ట్ర మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా రవీంద్ర భారతి డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి కృషి చేయాలని జాయ మల్లేష్ కురుమ సూచించారు.

# సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...

## గెలిపిస్తే గ్రామపంచాయతీ భవనం ,బస్టాండ్ నిర్మిస్తా...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** మమ్మల్ని సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే సొంత నిధులతో గోపాల్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు గోపాల్ నగర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న సిసి రోడ్లు, బస్టాండు, విద్యుత్ తీగల సమస్య, డ్రైనేజీ సమస్య, గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి అవసరమైతే సొంత నిధులతో నిర్మించి ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజాసేవ చేయడమే మా లక్ష్యమని మాకు వచ్చిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్, గంగారబోయిన ఐలయ్య, పిట్టల రాములు, నీల జంపయ్య, నాగభూషణం, సిరిపాటి సాయి తదితరులు పాల్గొన్నారు



# సర్పంచిగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తా...

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** కొత్త గ్రామపంచాయతీగా ఏర్పడిన గోపాల్ నగర్ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని తనకు ఓటు వేసి గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గిరబోయిన సృజన బాల సిద్ధులు అన్నారు. తమకు వచ్చిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గోపాల్ నగర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ, బస్టాండు, విద్యుత్ తీగల సమస్య ,సిసి రోడ్లు, అండ్ డ్రైనేజీ సమస్య ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి తను కృషి చేస్తానని ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.



# లింగంపల్లి గ్రామ ప్రజల సమస్యలు తీర్చటం నా ప్రధాన లక్ష్యం..

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** లింగంపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు జవాబుదారిగా పనిచేస్తానని తెలియచేస్తూ ఇంటి ఇంటి ప్రచారం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఒగ్గు. కవిత రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క అన్న ,అక్క మరియు చెల్లెమ్మలకు మీ అమూల్యమైన ఓటును నాకు కేటాయించిన ఉంగరం గుర్తు సీరియల్ నెంబర్ ఒక్కటి మీద వేసి గెలిపించగలరని కోరారు. గ్రామ ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా సాధారణ కుటుంబ మహిళ గా పోటీ చేస్తున్న అని తెలిపారు.ప్రచారంలో ప్రజలు సంపూర? మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.గ్రామంలోని అన్ని వార్డు లో డ్రైనేజ్, రోడ్లు, మౌళిక సదుపాయాలతో పాటు సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేరుస్తానని తెలియచేశారు.ఈ ప్రచారం లో వార్డు సభ్యులుగా బరిలో నిలిచిన అభ్యర్థులు అన్నేబోయిన.నరహరి, గాదర్ల. బాలరెడ్డి,చాప.సుమలత, గాదర్ల.మమత,బండి. సుధాకర్,బండి. స్వప్న, బండి.రమేష్, బొడ్డు.బాబు, పుట్ట.చంద్రయ్యా,కుక్కల. నరేష్ తో పాటు గ్రామ పార్టీ సీనియర్ నాయకులు,మహిళలు,గ్రామస్థులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న ప్రచారం లో పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ టౌన్ కమిటీ ఎన్నిక



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు దిగోదు నరసింహ చారి గారి ఆదేశాల మేరకు విశ్వబ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట టౌన్ విశ్వబ్రాహ్మణసంఘంనూతనకమిటీఎన్నుకోవడంజరిగింది.టౌన్అధ్యక్షుడి గాసుద్దోజునరసింహచారి,ఉపాధ్యక్షులుగా మహంకాళి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోడూరి వెంకటేశ్వర్లు కోశాధికారిగా కోడూరి కార్తీక్ ,గౌరవ అధ్యక్షులుగా కోడూరి రాములు ,కోడూరి వెంకట చారి, మహంకాళి వెంకటయ్య, కోడూరు సిద్ధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులకు ఉపాధ్యక్షులు మండల కమిటీ సభ్యులకు సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . సంఘం సభ్యుల అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఎవరికీ ఆపద వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి ప్రశాంత్, మహంకాళి ఉపేందర్ ,మహంకాళి యాదగిరి,మేడోజు శ్రీనివాస్, గద్దూజు మల్లేశం, గొల్లపల్లి ఉపేందర్, మహంకాళి ఉపేందర్, తంగళ్ళపల్లి రమేష్, మడిపోజు వెంకటేశ్వర్లు ,మడిపోజు ఆంజనేయులు, కోడూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న ఫిరోజ్ ప్రచారం...

## మద్దతుగా కదిలిన గ్రామ ప్రజలు





**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** మండలంలోని, పోచన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఫిరోజ్ ప్రచారం జోరు అందుకుంది. మాట్లాడుతూ గ్రామంలోని దుర్గమ్మ గుడి నుండి ప్రచారం ప్రారంభించి గ్రామంలోని గడపగడపకు తన కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. గ్రామంలో అవినీతిని ,అక్రమాలను సహించేది లేదని, అవినీతి రహిత గ్రామ సర్పంచ్ పాలన కొనసాగిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలందరికీ ప్రభుత్వం తరపున పోరాడి గ్రామస్తుల సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలందరికీ మంచినీటి సమస్య లేకుండా, మరియు మురికి నీటి కాలువల సమస్య తీరుస్తాను తెలియజేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, మరియు పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నన్ను గెలిపిస్తే పేద ప్రజలకు ఉచిత ఫంక్షన్ హాల్ నిర్మిస్తా....



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** గతంలో రెండుసార్లుగా వార్డ్ నెంబర్ గా పని చేసిన అనుభవం ఉందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అల్వాల నర్సింగరావు తెలిపారు. వారు మాట్లాడుతూ రెండుసార్లు ఎన్నికైన వార్డుకు మొత్తంలో సిసి రోడ్లు,విద్యుత్ దీపాలు ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ముఖ్యంగా మరుగుదొడ్లు లేక మండల మరియు మండలానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తను మరుగుదొడ్ల నిర్మాణం చేపడతానని పేర్కొన్నారు. మండల ప్రజలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని మరి ఏదైనా కార్యాలయంలో దళారులను సంప్రదించకుండా సరియగు సమయంలో సేవ చేస్తానని తెలియజేశారు. మండల ప్రజలు నన్ను సర్పంచిగా గెలిపిస్తే పేదలకు అందరికీ సౌకర్యవంతమైన ఫంక్షన్ హాల్ నిర్మించి మండల ప్రజలందరూ తమ శుభ కార్యక్రమాలు అక్కడ చేసుకునే విధంగా తోడ్పాటు అందిస్తానని పేర్కొన్నారు. తనకు వచ్చిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# గూడల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**పట్టణంలో గూడల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ,గెలిచిన వారు మరింత కృషి చేసి పైస్థాయి పోటీల్లో కూడా ప్రావీణ్యం సాధించాలని,అలాగే ఓటమి ఎదురైన వారు నిరాశ చెందకుండా మరింత పట్టుదలతో సాధన చేసి భవిష్యత్తులో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## పాపిరెడ్డిగూడ పురోగమనానికి

# కత్తెర గుర్తుకే ఓటు..!



పాపిరెడ్డిగూడ, డిసెంబర్ 7 (మన సాక్షి గొంతుక) : పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పల్లాటి కవిత లక్ష్మీనారాయణ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. ఆమె మాట్లాడుతూ “కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను ఆశీర్వదించండి. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కంకణం కట్టుకుని పని చేస్తాను. నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తాను” అని ధీమా వ్యక్తం చేశారు.“టీఆర్ఎస్%--%బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మన పాపిరెడ్డిగూడ గ్రామం నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేసింది. పల్లె ప్రగతి, గ్రామీణ ఉపాధి హామీ పథకం సహా అనేక కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యాయి. రైతు భరోసా, రైతు బంధు, రైతు బీమా, వృద్ధ పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు పల్లెల్లో కాంతులు నింపాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ప్రగతి కొంత మందగించింది. మళ్లీ గ్రామాన్ని పురోగతి బాటలో పెట్టాలంటే.. కత్తెర గుర్తుకు మీ మద్దతు అవసరం” అని కవిత లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.పోలింగ్ వివరాలుపోలింగ్ తేదీ : డిసెంబర్ 11, 2025 (గురువారం)సమయం : ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకుగుర్తు : కత్తెర“కత్తెర గుర్తుకే మన ఓటు.. పాపిరెడ్డిగూడ అభివృద్ధి మన చేతుల్లోనే!” అంటూ ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా ఏకగ్రీవంగా అభివృద్ధిని కోరుకుంటున్నారని, తాము మంచి ప్రజా సేవకులుగా నిలుస్తామని హామీ ఇచ్చారు.



## పోచన్నపేటలో మార్పు

# కోరుతున్న ప్రజలు

### వారి అభిప్రాయం మేరకే పోటీ చేస్తున్న..

## బిజెపి పార్టీ అభ్యర్థి సద్ది సోమిరెడ్డి

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో ప్రజలు పాలనలో మార్పు కోరుకుంటున్నారని బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి సద్ది సోమిరెడ్డి అన్నారు. ఆదివారం జరిగిన ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి తనకు వచ్చిన ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లిన ఎవరిని అడిగినా ప్రజలు పాలనలో మార్పు కోరుకుంటున్నారని, అందుకే నేను బరిలో ఉన్నానని తెలియజేశారు. తను గెలిపిస్తే పాలనలో మార్పు తేవడమే కాకుండా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల కోసమే పాలన ప్రజలు సంక్షేమమే పరిపాలన అనే నినాదంతో ముందుకు వెళ్తానని వారికి క్షేమమే తన పరిపాలనకు నిదర్శనం అవుతుందని అందుకే వచ్చిన ఈ అవకాశాన్ని సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా రాజకీయ జీవితం ప్రజాసేవకే...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా గూడ సిద్ధారెడ్డి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా రాజకీయ జీవితం ప్రజాసేవ కే అంకితం చేశానని అన్నారు.గత 40 సంవత్సరాల నుండి గ్రామంలో రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉన్నానని పేర్కొన్నారు. 2001 నుండి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో మండలం నుంచి పాల్గొన్న మొదటి వ్యక్తిగా పేర్కొన్నారు. గ్రామంలో గతంలో ఎంపిటిసి గా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డానని పేర్కొన్నారు. ఈసారి గ్రామ సర్పంచ్ జనరల్ సీట్ రావడంతో తనకు అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజల్ని కోరారు. గ్రామంలోని ప్రతి సమస్యను తన సమస్యగా భావించి ప్రజల కష్టాలలో భాగం పంచుకుంటానని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్ గా ఎన్నుకున్న వెంటనే పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు సమన్యాయం చేస్తానని పేర్కొన్నారు

# మాకు ఏ పార్టీ లేదు ప్రజలే మా పార్టీ...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** మాకు ఏ పార్టీ లేదని ప్రజలే మా పార్టీ అని బచ్చన్నపేట స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గంధమల్ల ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి తండ్రి గంధమల్ల ఇస్తరి గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలియజేశారు. ఇప్పుడు తనని గెలిపిస్తే మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని నిరుపేదలకు ,ఇండ్లు ,రేషన్ కార్డులు అందే విధంగా ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. తనకు వచ్చిన లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు